ప్రజాశక్తి
బుధవారం 13 మార్చి 2024
5
పార్వతీపురం మన్యం



అక్రమ అరెస్టు అమానుషం

ప్రజాశక్తి - సీతంపేట

మార్చి, ఏప్రిల్ నెలలో రెన్యువల్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిని ఇచ్చేందుకు పాడేరులో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఇంటికి వెళ్లిన ఆదివాసీ మాతృ బహు భాష ఉపాధ్యాయుల సంఘం నాయకులు చంద్రయ్య, వీరయ్య, శ్రీను, కుమారి, చిట్టిబాబు సర్వభనాయుడును అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని ఆదివాసీ బహుభాష ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సవర డోంబు, జిల్లా అధ్యక్షులు ఆనందరావు, కోశాధికారి ఎల్లంగో, కె.నవీన్, మహిళా సభ్యులు భారతి, లక్ష్మి ఖండించారు. అలాగే కె.ఆర్.పురం, పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎ ఆదివాసీ బహుభాష ఉపాధ్యాయుల సంఘం ఉపాధ్యాయులు సంఘీభావం తెలిపారు.



టిడిపిలో కమలం చిచ్చు

- విజయనగరం, అరకు పార్లమెంట్ స్థానాలను బిజెపికి వదిలేసిన అధిష్టానం
- అగ్గిమీద గుగ్గిలమౌతున్న తెలుగు తమ్ముళ్లు
- నెల్లిమర్లలో ఉనికి కోల్పోనున్న తెలుగుదేశం
- పునరాలోచించకపోతే నష్టపోతామంటున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో విజయనగరం, పార్వతీపురం జిల్లాల టిడిపిలో కమలం చిచ్చురేపింది. పొత్తులో భాగంగా టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక నాయకులు, కార్యకర్తలు నిర్విరామంగా వ్యతిరేకత ప్రదర్శిస్తునే ఉన్నారు. ఇది చల్లారకముందే బిజెపితో పొత్తు కుదుర్చుకోవడం, విజయనగరం, అరకు పార్లమెంట్ స్థానాలు బిజెపికి కేటాయిస్తున్నట్టు వెల్లడించడంతో ఈ రెండు జిల్లాల్లోనూ టిడిపి నాయకులు, కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. వాస్తవానికి విజయనగరం, పార్వతీపురం జిల్లాలో ఒకప్పుడు టిడిపికి కంచుకోట వంటివి. గత ఎన్నికల్లో ఒక్కసీటు కూడా గెలవకపోయినా ఓట్లు రీత్యా టిడిపి తక్కువేం కాదు. వైసిపి నాయకుల నుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తెలుగు తమ్ముళ్లు పార్టీలో నిలబడ్డారు. 2024లోనైనా తమ పార్టీ అధికారంలోకి రాకపోతుందా? తాము బలపరుస్తున్న నేతలు ఎంపీ కాకపోతారా? అని ఎదురు చూశారు. కానీ, ఆ ఆశలు అడియాశలే అయ్యాయి. బిజెపితో పొత్తు పేరిట విజయనగరం పార్లమెంట్ పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల టిడిపి కేడర్ బిజెపి అభ్యర్థికి ఓటు వేయాల్సి రావడంతో జీర్ణించుకోలేకపోతున్నారు. నెల్లిమర్లలో అయితే, సైకిల్ గుర్తుకు ఓటేసే అవకాశమే లేని దుస్థితి దాపురించింది. ఈనేపథ్యంలో జిల్లా నాయకులు మొదలుకుని, సామాన్య కార్యకర్తల వరకు తీవ్ర ఆవేదనతో అధిష్టాన వైఖరిని తప్పుపడుతున్నారు. బిజెపితో జతకడితే మొదటికే మోసం జరుగుతుందంటూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులు సైతం లోలోపల మదనపడుతున్నారు. సాలూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మరో అడుగు ముందుకు వేసి 'అరకు పార్లమెంట్ బిజెపికి ఇవ్వకుండా మీరంతా సిఫార్సు చేయండి' అంటూ ఏకంగా సోషల్ మీడియా ద్వారా పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం గమనార్హం. ఇంతలా మదనపడుతున్న టిడిపి శ్రేణులు, నాయకులు బిజెపికి ఎలా పనిచేస్తారన్నది విశ్లేషకుల ప్రశ్న. పార్లమెంట్ అభ్యర్థి వ్యక్తిగత చర్మిష్మా దాని పరిధిలోని అసెంబ్లీ అభ్యర్థులకు ఎంతో కొంత ఉపయోగపడవచ్చన్నది సర్వసాధారణం. కానీ, అదే ఎంపీ అభ్యర్థి బిజెపి తరపున పోటీచేయడంతో మొత్తం అసెంబ్లీ స్థానాల్లో ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం కనిపిస్తోందని పలువురు విశ్లేషిస్తున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. పదేళ్లపాటు కేంద్రంలో అధికారం వెలగబెట్టిన బిజెపి విభజన చట్టంలోని హామీలను అమలు చేయలేదు. ముఖ్యంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదు. విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు హామీ కూడా అమలు చేయలేదు. చివరకు విభజన హామీల్లో భాగంగా జిల్లాకు మంజూరు చేసిన గిరిజన వర్శిటీకి కూడా తగిన నిధులు కేటాయించలేదు. దీంతో, ఆ వర్శిటీ ప్రస్తుతం అసౌకర్యాలు, సమస్యల నడుమ పరాయి పంచన నడుస్తోంది. ఈ నేపథ్యంలో బిజెపి అభ్యర్థులకు ప్రజలు సహకరించే పరిస్థితి లేదని, ఆ ప్రభావం టిడిపి తరపున పోటీచేసే అభ్యర్థులపైనా పడుతుందని చర్చోపచర్చలు నడుస్తున్నాయి. ఇంతనష్టం మనకి అవసరమా? అంటూ టిడిపిలో చర్చనడుస్తోంది. సొంతపార్టీకి ఒక్క ఓటు కూడా వేసుకునే అవకాశం లేకపోవడంతో నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యర్తలు అధిష్టానంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీంతో, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల టిడిపి కేడర్‌లో తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది.

గీతకు ఎమ్‌పి సీటు ఇవ్వొద్దని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలికి ఫిర్యాదు

అదేబాటలో టిడిపి అభ్యర్థి సంధ్యారాణి

ప్రజాశక్తి - సాలూరు

మాజీ ఎమ్‌పి కొత్తపల్లి గీతకు అరుకు ఎమ్‌పి సీటు ఇవ్వొద్దని కోరుతూ బిజెపి రాష్ట్ర నాయకత్వానికి మన్యం జిల్లా నాయకులు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. గీతకు కులవివాదం వెంటాడుతున్న నేపథ్యంలో ఆమె టికెట్ ఇవ్వొద్దని జిల్లా నాయకులు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి. మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యాన జిల్లా నాయకులు అమరావతి వెళ్లి ఫిర్యాదు చేశారు. గీత ఎస్టీ కాదనే వివాదం నడుస్తున్నదని, దీని వల్ల పార్టీ విజయావకాశాలు దెబ్బతింటాయని పేర్కొంటూ ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదు పై రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి సానుకూలంగా స్పందించలేదని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గీత 2014లో అరుకు ఎంపిగా పోటీ చేసి విజయం సాధించారు. వైసిపి తరపున పోటీ చేసి గెలుపొందిన గీత తర్వాత ఆ పార్టీకి దూరమయ్యారు. గీత ఎస్టీ కాదని గిరిజన సంఘాలు ఫిర్యాదు చేయడంతో తూర్పు గోదావరి అధికారులు విచారించి నివేదిక అందజేశారు. ఆమె ఎస్టీ కాదని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ తుది నివేదిక అందజేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ పరిశీలక కమిటీ కూడా విచారణ జరిపి ఆమె ఎస్టీ కాదని ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై ఆమె హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుని ఎస్టీనని చెప్పుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. టిడిపి, జనసేన, బిజెపిల మధ్య పొత్తు ఖరారు కావడంతో అరుకు ఎంపి సీటు బిజెపికి కేటాయించారు. దీంతో మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా గీత పోటీ చేయనున్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్న గీతనే ఎంపీ అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీంతో ఆ పార్టీ మన్యం జిల్లా నాయకులు వ్యతిరేకిస్తూ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

టిడిపిలోనూ వ్యతిరేకత

అరుకు ఎంపీ అభ్యర్థిగా కొత్తపల్లి గీత నే ఖరారు చేసే అవకాశాలు కనిపిస్తుండడంతో భాగస్వామ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు కూడా వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా టిడిపి అభ్యర్థి సంధ్యారాణి కూడా ఎంపీ సీటు గీత ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బిజెపి, టిడిపి, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులున్న సోషల్ మీడియా గ్రూపులో సంధ్యారాణి అరుకు ఎంపీ సీటుపై వ్యతిరేకత వ్యక్తం చేశారు. గీత కు సీటు ఇవ్వకుండా చూడాలని కోరుతూ సంధ్యారాణి సోషల్ మీడియా గ్రూపులో తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. దీంతో బిజెపి ఎంపి అభ్యర్థిగా గీత పోటీపై ప్రధాన భాగస్వామ్య పార్టీ టిడిపి నాయకుల్లోనూ అసంతృప్తి సెగలు బయటికి వస్తున్నాయనేది స్పష్టమవుతోంది. ఎవరెన్ని చెప్పినా బిజెపి, టిడిపి అధిష్టానాలు కొత్తపల్లి గీతనే ఎంపీ అభ్యర్థిగా దించే అవకాశాలు ఉన్నాయి.

పాలకుల నిర్లక్ష్యం వల్లే పూర్తి కాని గుమ్మిడి గెడ్డ రిజర్వాయర్

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

వైసిపి, టిడిపిల నిర్లక్ష్యం వల్లే గుమ్మిడిగెడ్డ మినీ రిజర్వాయర్ పూర్తికాలేదని సిపిఎం సీనియర్ నాయకులు మండంగి రమణ ధ్వజమెత్తారు. మండలంలోని బొడ్లగూడలో విలేకర్లతో మాట్లాడుతూ గుమ్మిడిగెడ్డపై మినీ రిజర్వాయర్ నిర్మిస్తే కురుపాం, కొమరాడ, జియ్యమ్మవలస, గరుగుబిల్లి మండలాల్లో 10 వేల ఎకరాలకు సాగునీరందుతుం దన్నారు. అయితే పాలక పార్టీల నిర్లక్ష్యం వల్ల సాగునీరందక ఈ 4 మండలాల గిరిజనులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఎం గత మూడు దశాబ్దాలుగా గుమ్మిడి గెడ్డపై మినీ రిజర్వాయర్ నిర్మించాలని పోరాడుతున్నా పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గుమ్మిడిగెడ్డ మినీ రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గుమ్మిడిగెడ్డ రిజర్వాయర్ నిర్మించలేని వైసిపి, తెలుగుదేశం పార్టీలు ఎన్నికల్లో ప్రజల వద్దకు ఎలా వస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా గుమ్మిడిగెడ్డకు నిధులు కేటాయించక పోతే రైతాంగాన్ని కదిలించి పోరాడతామని అన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.తిరుపతి రావు, కోలక అవినాష్ కుమార్, కొల్లి గంగు నాయుడు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు మండంగి రమణ

నిబంధనలు తెలుసుకోవాలి : జెసి

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమనిబంధనలు తెలుసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక తెలిపారు. ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన సదస్సును స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం ఏర్పాటు చేసి ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధివిధానాలను వివరించారు. నామినేషన్లు దాఖలు చేసేటప్పుడు నామినేషనుపత్రాలతో పాటు అందించాల్సిన పత్రాలు, ఎన్నికల సమయంలో ప్రవర్తనా నియమావళి, ఎన్నికల ఖర్చు, ప్రచారం కోసం అనుమతులు, ఎలక్ట్రానిక్ ఓటంగు మిషన్లు, పోస్టలు బ్యాలెట్, ఇంటి వద్ద ఓటింగు, ఎన్నికల సమయంలో చేయాల్సిన, చేయకూడని పనులపై అవగాహన కల్పిస్తూ సదస్సు నిర్వహించారు. వికలాంగులకు, 85 సంవత్సరాలు దాటి పోలింగు కేంద్రానికి రాలేని వృద్ధులకు ఇంటి వద్ద ఓటు వేసుకొనే సదుపాయం కల్పిస్తున్నామని, దీనికి ముందుగా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రచారానికి సంబంధించి వాహనాలు, లౌడ్ స్పీకర్లకు, సమావేశాలు, ఊరేగింపులకు ముందుగా అనుమతి తీసుకోవాలని జాయింటు కలెక్టరు తెలిపారు. వీరిటిలో పాటు మరిన్ని వివరాలను ఆమె ప్రతినిధులకు సూచించారు. ఈ సదస్సులో ఇన్ ఛార్జ్ డిఆర్ఓ జి.కేశవనాయుడు, డిప్యూటీ కలెక్టర్ ఆర్ వి సూర్యనారాయణ, డిపిఆర్ఓ లోచర్ల రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెసి శోభిక

జిల్లాలో మరో 71 అభిలాష గ్రంథాలయాలు

పార్వతీపురంరూరల్ : జిల్లాలో అత్యంత ఆదరణ పొందుతున్న తరుణంలో మరో 71 అభిలాష గ్రంథాలయాలు కొత్తగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఇప్పటికే 98 గ్రంథాలయాలు గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేయగా వాటికి అదనంగా మరో 71 సచివాలయాల్లో గ్రంథాలయాలు ప్రారంభించి ఉన్నత విద్యను అభ్యసించి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతకు మరింత విశ్వాసాన్ని అందించడం జరిగింది. 168 అభిలాష గ్రంథాలయాల్లో వివిధ పరీక్షలకు ఉపయోగపడే 132 పుస్తకాలను అందుబాటులో ఉంచారు. ఉపాధ్యాయ నియామక డీఎస్సీ నోటిఫికేషన్ రాష్ట్రంలో ఇవ్వడం, చాలామంది విద్యార్థులు ఆ పరీక్షకు సన్నద్ధమవుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన 27 రకాల పుస్తకాలను కొత్తగా సరఫరా చేసి యువతకు అందుబాటులో ఉంచారు. అభిలాష గ్రంథాలయాల్లో 2,748 మంది పుస్తకాలు పొందేందుకు యాప్‌లో ఇప్పటి వరకు నమోదు చేసుకున్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న 2,650 మంది వరకు పుస్తకాలను వినియోగించుకుంటున్నారు.



వన్‌స్టేషన్-వన్‌ప్రొడక్ట్ స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వన్ స్టేషన్ - వన్ ప్రొడక్ట్ స్టాల్ జాతికి అంకితం

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

వన్ స్టేషన్ - వన్ ప్రొడక్ట్ స్టాల్‌ను భారత ప్రధాని నరేంద్ర మోడీ జాతికి అంకితం చేశారు. మంగళవారం గుజరాత్ లోని అహమ్మదాబాద్ లో ప్రధాని మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభిస్తున్న వన్ స్టేషన్ - వన్ ప్రొడక్ట్ స్టాల్ కార్యక్రమాన్ని స్థానిక బెలగాం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వర్చువల్ విధానంలో రైల్వే శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. వికసిత భారత్-నవ నిర్మాణ్‌లో భాగంగా సుమారు రూ.11లక్షల కోట్లతో రైల్వే వ్యవస్థ ఆధునీకరణకు పనులకు కేటాయించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ మహేంద్ర కుమార్ మాట్లాడుతూ గిరిజనుల ఉత్పత్తులను దేశంలోని అన్ని ప్రాంతాలకు సరఫరా చేసేలా కేంద్రం చర్యలు తీసుకుందన్నారు. ప్రతి ఏటా గిరిజనులు పండించిన పంటలకు మద్దతు ధరను కల్పిస్తూ, సంక్షేమ ఫలాలను గిరిజనులకు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, రైల్వే చీఫ్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎఐడిఎస్ డాక్టర్ సాలూరు మురళీష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - పార్వతీపురం

ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో గల మహాత్మా జ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి (ఆంగ్ల మాధ్యమం)లో ప్రవేశాలకు బిసీ, ఎస్సీ, ఎస్టీ, ఇబిసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కన్వీనరు ప్రిన్సిపల్ మూకల పెంటయ్య తెలిపారు. 9 నుంచి 11ఏళ్లు గల బిసి, ఇబిసి, ఇతర విద్యార్థులు, 9 నుంచి 13ఏళ్లు గల ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు https://mjpapbcwreis.apcfss.inలో వంద రూపాయలు చెల్లించి మార్చి 31లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, రిఫరెన్స్ నెంబరు ఉపయోగించి హాల్ టికెట్ డౌన్లోడు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష 27.04.2024న నిర్వహించబడునని తెలిపారు. గజపతినగరం (బాలురు) పాఠశాలలో 80 సీట్లు, నెల్లిమర్ల స్కూలు, జూనియర్ కళాశాల (బాలికలు) 80 సీట్లు, నెల్లిమర్ల (మత్స్యకార) బాలురు 80 సీట్లు, గంట్యాడ (బాలికలు) పాఠశాలలో 80 సీట్లు, విజయనగరం (బాలురు) పాఠశాలలో 40 సీట్లు, కొత్తవలస జమ్మాదేవిపేట (బాలికలు) పాఠశాలలో 40 సీట్లు, కారాడ, (బొబ్బిలి) బాలురు పాఠశాలలో 80 సీట్లు, సాలూరు బాలికల పాఠశాలలో 80 సీట్లు, కురుపాం బాలురు పాఠశాలలో 40 సీట్లు, పార్వతీపురం బాలికల పాఠశాలలో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

జగన్‌ను విస్మరిస్తే కుటుంబాల్ని మర్చినట్లే

చేయూత పంపిణీలో డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి - సాలూరు


సిఎం జగన్ మోహన్‌రెడ్డిని మరిచిపోతే పేదలు వారి కుటుంబాలను మరిచిపోయినట్లవుతుందని డిప్యూటీ సిఎం రాజన్నదొర అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ డ్వాక్రా మహిళలకు చేయూత చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో జన్మభూమి కమిటీలకు ముడుపులు ఇస్తే గాని సంక్షేమ పథకాలు పేదలకు అందేవి కావన్నారు. రేపటి ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే ఇప్పుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలేవీ వుండవని చెప్పారు. వైసిపిని గెలిపించుకోకపోతే పేదలే ఎక్కువగా నష్టపోతారని రాజన్నదొర చెప్పారు. అనంతరం 2768 మంది మహిళలకు రూ.5.19 కోట్లు చేయూత చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ గిరిరఘు, కౌన్సిలర్లు రాపాక మాధవరావు, గొర్లి వెంకటరమణ, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్జాపు సూరిబాబు పాల్గొన్నారు.

బాబు, పవన్ మోసగాళ్లు

సాలూరురూరల్ : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మోసగాళ్లని డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. మండలంలోని బాగువలసలో డ్వాక్రా మహిళలకు చేయూత చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపితో కలిసి రానున్న ఎన్నికల్లో పోటీకి వస్తున్నాయని చెప్పారు. 2014 ఎన్నికల ముందు టిడిపి ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందన్నారు. ఇప్పుడు మళ్లీ ఆచరణ సాధ్యం కాని హామీ లతో ప్రజల ముందుకు వస్తున్నారని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల కష్టసుఖాల్లో అందుబాటులో వుండే నాయకుడు రాజన్నదొర అని అన్నారు. టిడిపి అభ్యర్థి సంధ్యారాణి ఎమ్మెల్సీ గా నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం మహిళలకు 7.67 కోట్ల రూపాయల చెక్కుల ను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, జెసిఎస్ కన్వీనర్ కె.త్రినాధనాయుడు, ఎంపిడిఒ ఫణీంద్ర కుమార్, ఎఎంసి మాజీ చైర్‌పర్సన్ దండి అనంతకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు సువ్వాడ భరత్ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు దండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస : మండలంలోని పెదమేరంగి కూడలిలో గల సత్య కైలాస్ పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే పాముల శ్రీవాణి నాల్గవ విడత వైయస్సార్ చేయూత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మేలు చేసిందన్నారు. కావున రానున్న ఎన్నికల్లో వైసిపికి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఎం శశికళ, కన్వీనర్ ఎం.గౌరీశంకర్రావు, ఎంపిడిఒ పి.శ్రీనివాసరావు, ఎపిఎం ముదిలి నాగభూషణరావు, ఎం.కిషోర్, సంపత్‌కుమార్, అనంతనాయుడు, భువన మోహన్‌రావు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతంపేట : మహిళ బాగుంటే.. కుటుంబం, రాష్ట్రం బాగుంటుందని స్థానిక ఎమ్మెల్యే వి.కళావతి అన్నారు. స్థానిక ఐటిడిఎ గ్రీస్ ఫీల్డ్ స్టేడియంలో వైఎస్ఆర్ చేయూత పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పథకం కింద మహిళల జీవనోపాధుల నిమిత్తం ఒక్కొక్కరికీ రూ.18,750 చొప్పున నాలుగో విడత ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఈ ఆసరా డబ్బుతో మహిళలు వ్యాపారాలు, చేతివృత్తులు, చిన్నపాటి పరిశ్రమలు నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ, జడ్పిటిసి సవర ఆదిలక్ష్మి, ప్రతినిధి సవర రాము, ఎఎంసి చైర్మన్ హిమరక మోహన్‌రావు, ఎంపిడిఒ కె.గీతాంజలి, ఎపిడి సన్యాసిరావు, ఎపిఎం విజయకుమారి, సర్పంచులు ఎ.కళావతి, కె.వెంకటనాయుడు, పలువురు ఎంపిటిసిసభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

రోడ్ల విస్తరణతో అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సీతంపేట

రహదారుల విస్తరణతో ఏజెన్సీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని స్థానిక ఎమ్మెల్యే వి.కళావతి అన్నారు. మండలంలోని కడగండి పంచాయతీ పరిధిలోగల పెద్దవంగర గూడ నుండి పెద్దవంగర వరకు గల రోడ్డు నిర్మాణం సుమారు అంచనా విలువ రూ.35 లక్షలతో పూర్తి చేసిన సి.సి. రోడ్డును మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ తమ గ్రామానికి కొత్తగా రోడ్డు నిర్మించినందుకు చాలా ఆనందంగా ఉందని, వైసిపి ప్రభుత్వం ద్వారా స్థానిక ప్రజలందరికీ సకాలంలో సంక్షేమం అందుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు సవర లక్ష్మి, ప్రతినిధి రాము, వైస్‌ఎంపిపిలు, జెసిఎస్ కో - ఆర్డినేటర్, స్థానిక సర్పంచ్ కొండగొర్రి కుమారి, మండల ఎంపీటీసీలు - సర్పంచ్లు, గ్రామ సచివాలయం కన్వీనర్లు, వైసిపి నాయకులు, నాయుకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన భవనం ప్రారంభం

మండల కేంద్రమైన సీతంపేటలో కొత్తగా రూ.18,29,000 అంచనా విలువతో నిర్మితమైన రైతు ఉత్పత్తిదారుల సంస్థ నూతన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే వి.కళావతి, ఐటిడిఎ పిఒ కల్పనాకుమారి మంగళవారం ప్రారంభించారు. ఈ కేంద్రం రైతులకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని, కావును దీన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ, జడ్పిటిసి సవర ఆదిలక్ష్మి, ప్రతినిధి సవర రాము, ఎఎంసి చైర్మన్ హిమరక మోహన్‌రావు, ఎంపిడిఒ కె.గీతాంజలి, వివిధ హెూదాల్లో ఉన్న ముఖ్య నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి ఉన్నతాధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కళావతి


మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

స్థానిక మున్సిపల్ కమిషనర్‌గా కె.శ్రీనివాస్ మంగళవారం తన చాంబర్లో బాధ్యతలు చేపట్టారు. శ్రీనివాస్ గతంలో నిడదవోలు మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరము కమిషనర్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే ఎ.జోగారావు, చైర్పర్సన్ వైస్‌చైపర్సన్లు, పాలకవర్గం సూచనలు, సలహాలు మేరకు పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ వారి సూచనలను, సలహాలను తీసుకుంటూ విధులు నిర్వహిస్తానని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాస్‌తో అన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ఎమ్మెల్యే జోగారావును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని దుస్సాలువాతో సత్కరించి మొక్కను అందించారు. పట్టణంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న కమిషనర్ శ్రీనివాస్

ఎన్నికల నియమావళి పాటించాలి

ప్రజాశక్తి - సాలూరు

ఎన్నికల నియమావళి విధిగా పాటించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్ అన్నారు. మంగళవారం సాలూరులో పర్యటించిన పిఒ రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం నిర్మాణ పనులను పరిశీలించారు. ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించారు. సంబంధిత అధికారులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వాహనాలు, ఆర్ఓ కార్యాలయం నుంచి సుమారు వంద మీటర్ల దూరం ఉండాలని, వాహనాల భద్రతను పరిశీలించాలని సిఐను ఆదేశించారు. ఆర్అండ్బి గెస్ట్‌హౌస్ పెండింగ్ పనులను పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. పి.కోనవలసలో పిఒ క్యాంప్ హౌస్ పనులన్నింటినీ వారం రోజుల్లో పూర్తి చేయాలని ఇఇ టిడబ్ల్యు, డిఇ, ఎఇలను పిఒ ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డిఇఒ పగడాలమ్మ

కెజిబివిని పరిశీలించిన డిఇఒ

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

మండలంలోని కవిటిభద్రలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం డిఇఒ పగడాలమ్మ ఆకస్మికంగా పరిశీలించారు. ఇంటర్ విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు ఏ విధంగా రాస్తున్నది అడిగి తెలుసుకున్నారు. అలాగే పదో తరగతి విద్యార్థుల పరీక్షలకు సన్నద్ధతపై ఆరా తీశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది శతశాతం ఉత్తీర్ణత సాధించాలని అందుకు ఉపాధ్యాయులు విద్యార్థినులకు తర్ఫీదు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ డి.మణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

ప్రజాశక్తి - సీతానగరం

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎంపిడిఒ ఎం.ఈశ్వరరావు అన్నారు. మండలంలోని జోగింపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో ఆయన మంగళవారం మాట్లాడారు. ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే పాఠశాలలను దత్తత తీసుకున్న మండల స్థాయి అధికారులు వారిపై ప్రత్యేకంగా ఉంచుకోవాలన్నారు. అలాగే కస్తూరిబాయి పాఠశాలలో ఎంఇఒ జి.సూర్యదేవుడు, గాజులవలస జిల్లా పరిషత్ పాఠశాలకు ఎ.ఎస్.అవినాష్ వెళ్లి ఉపాధ్యాయులు విద్యార్థులను కలిగించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షల సమయంలో జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి - కురుపాం

పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకొని పరీక్షలకు సిద్ధంగా ఉండాలని స్థానిక తహశీల్దార్ బిఎస్ఎస్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్న పదో తరగతి విద్యార్థుల వద్దకు వెళ్లి వారి విద్యా సామర్థ్యాలు పరీక్షించి అనంతరం పరీక్షకు ఏ విధంగా పరీక్షలకు సిద్ధమవ్వాలి, పరీక్ష రాస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు టి. శంకర్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

14న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - గరుగుబిల్లి

మండలంలోని రావుపల్లిలో ఈనెల 14న ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు ఆశయ హెల్పింగ్ హేండ్స్ సభ్యులు చుక్క జగన్, పళ్లెం భార్గవరాములు తెలిపారు. ఈమేరకు డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులుచే కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామంలోని శ్రీసత్య సాయిబాబా మందిరం ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. వైద్య శిబిరంలో వైద్యుల సూచనల మేరకు ఆపరేషన్లు అవసరమయ్యే వారికి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చేయనున్నామని క్యాంపు సూపర్వైజర్ సిహెచ్ వెంకటరమణ తెలిపారు. రావుపల్లితో పాటు కొత్తూరు, కొత్తపల్లి, గరుగుబిల్లి గ్రామాలకు చెందిన వారు ఉచిత మెగా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

163 మందికి నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి - వీరఘట్టం

స్థానిక శ్రీ సత్య సాయి మందిరంలో మంగళవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి నేత్ర వైద్యాధికారి ఎస్.రత్నంరాజు 163 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 72 మందిని ఎంపిక చేసి శస్త్ర చికిత్సల కోసం విశాఖ శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి తరలించారు. నవజీవన తిరుపతి వ్యవస్థాపకులు డాక్టర్ కెఎస్ ఆచార్య ఆర్థిక సహాయంతో పాలకొండ మండలం బడ్డుమాసింగి ప్రగతి సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్యాంపు ఇన్చార్జి సిహెచ్ వెంకటరమణ, ఆలయ కన్వీనర్ జి.గౌరీ శంకర్, జి.మురళీకృష్ణ, హరిబాబు, ఎం.వరహాలనాయుడు, కె.సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

17న పార్వతీపురంలో సిర్లి పోతన్న జాతర

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

ఈనెల 17న పార్వతీపురంలో సిర్లి పోతన్న జాతర జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మండలంలోని నరిసిపురంలో గణాచారులు ప్రచారం మంగళవారం నిర్వహించారు. పార్వతీపురం నవరత్న టాకీస్ వెనుక ఉన్న దుర్గ గుడి రహదారిలో జరిగే జాతర నాడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయి.


జెఎన్‌టియులో మహిళా దినోత్సవ వేడుకలు

విజయనగరం : జెఎన్‌టియులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె వెంకట్ సుబ్బయ్య ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రేణురజనీ, ఇసిఇ డిపార్టిమెంట్ హెడ్ డాక్టర్ జి.పద్మావతి మాట్లాడుతూ మహిళలు లేని రంగం లేదన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులకు, విద్యార్థినులకు నిర్వహించిన పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు.

గిరిజన యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి- మక్కువ

మండలంలోని నందలో గిరిజన యువతకు టిడిపి మండల మాజీ అధ్యక్షులు పెంట తిరుపతిరావు వాలీబాల్ కిట్లును అందజేశారు. యువత కోరిక మేరకు గ్రామానికి వచ్చి టిడిపి బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా గత టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు వివరించడంతో పాటు, వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని అక్కడి గిరిజనులకు వివరించారు. గిరిజన రైతులకు సబ్సీడీ ద్వారా అందించే వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, పనిముట్లు అందించడంలో విఫలమైందని వారికి తెలిపారు. కార్యక్రమంలో శంబర ఎంపిటిసి తీళ్ల పోలినాయుడు, చొక్కాపు బుచ్చినాయుడు, మేలాపు శ్రీనివాసరావు, స్థానిక నాయకులు రామకష్ణ, బీరు, చిన్నప్ప పాల్గొన్నారు.


గిరిజన యువతకు వాలీబాల్ కిట్లు అందజేస్తున్న టిడిపి నాయకులు

పలుచోట్ల వైసిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి వైసిపితోనే సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. వైసిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నియోజకవర్గ పరిధిలో గల మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ కార్యాలయం వద్ద వైసిపి జెండాను ఆవిష్కరించి, కేక్ ను కట్ చేసి ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి వైయస్ఆర్ విగ్రహం వద్దకు పాదయాత్రగా వెళ్లి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్‌లు కొండపల్లి రుక్మిణి, యిండుపూరు గున్నేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, మామిడి బాబ్జీ, అలజంగి రవికుమార్, ఎంపీపీలు మజ్జి శోభారాణి, బలగ రమణమ్మ, గుడివాడ నాగమణి, ఎఎంసి ఛైర్‌పర్సన్, వైస్ చైర్మన్, పలువురు వైసిపి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, స్టేట్ డైరెక్టర్లు, ఎఎంసి డైరెక్టర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పార్వతీపురం : వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

సాలూరు: వైసిపి 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం డిప్యూటీ సీఎం రాజన్నదొర నివాసంలో తొలుత పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం బోసు బొమ్మ జంక్షన్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తర్వాత పార్టీ బర్త్ డే కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్లు జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ గిరిరఘు, కౌన్సిలర్లు గొర్లి వెంకటరమణ రాపాక మాధవరావు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్జాపు సూరిబాబు పాల్గొన్నారు.


వీరఘట్టంలో వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్‌పిటిసి కన్నతల్లి

సీతంపేట: వైసిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైసిపి జెండాను ఎమ్మెల్యే వి.కళావతి ఎగువేశారు. అనంతరం వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ, జడ్పిటిసి సవర ఆదిలక్ష్మి, ప్రతినిధి సవర రాము, ఎఎంసి ఛైర్మన్ హిమరక మోహన్‌రావు, వివిధ హెూదాల్లో ఉన్న ముఖ్య నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పాలకొండ : స్థానిక నగర పంచాయతీ పరిధిలోని వైఎస్ఆర్ జంక్షన్ వద్ద మంగళవారం వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విప్ విక్రాంత్ పాల్గొని వైయస్సార్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఛైర్మన్ యందవ రాధాకుమారి, వైస్ ఛైర్మన్లు రౌతు హనుమంతరావు, పల్లా ప్రతాప్, పట్టణ వైసీపీ అధ్యక్షులు వెలమల మన్మథ రావు, ఎంపీపీ బొమ్మాలి భాను, వైస్ ఎంపీపీలు సూర్యప్రకాష్, అనిల్, నగర పంచాయతీ కౌన్సిలర్లు, నగర పంచాయతీ పరిధిలోని నాయకులు, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరఘట్టం: మండలం కత్తులకవిటిలో జడ్పిటిసి జంపు కన్నతల్లి ఆధ్వర్యంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటే నినాదాలు చేశారు. అనంతరం జడ్పిటిసి జంపు కన్నతల్లి మాట్లాడుతూ గీతాంజలి మరణానికి కారకు రాలైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గేదెల సరోజిని, ఎంపిటిసి కొత్తకోట పరిమిల, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అందరి నోట జయకృష్ణ మాట

ప్రజాశక్తి-పాలకొండ

నియోజకవర్గంలో అందరి నోట జయకృష్ణ నామస్మరణ వినిపిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ సారి జయకృష్ణకే టికెట్ ఇవ్వాలని, ఆయన తప్పితే వేరే ఏ అభ్యర్థి అయినా గెలుపుపై ధీమా లేదని టిడిపి కార్యకర్తలతో పాటు సామాన్యుల నోట కూడా వినిపిస్తుంది. వివాదరహితుడు, సౌమ్యుడు, అవినీతి రహితుడు అయిన జయకృష్ణ ఎమ్మెల్యే అభ్యర్థికి సరైన వ్యక్తి అని, ప్రజల్లో కూడా ఆయనే టిడిపి అభ్యర్థిగా ముద్ర పడ్డారని, పార్టీలో ఉన్న గ్రూపులను పట్టించుకుని టికెట్‌ను వేరే పార్టీకి అయినా, పార్టీలో కూడా వేరే వ్యక్తులకు ఇస్తే ఓటర్లలో ఇబ్బంది ఎదురవుతుందని కార్యకర్తలు బాహాటంగానే చెబుతున్నారు. పార్టీలో గ్రూపు రాజకీయాలు ఉన్నా జనాల్లో మాత్రం జయకృష్ణకే ఎమ్మెల్యే అభ్యర్థిగా మంచి పేరు ఉండడం కొసమెరుపు. పార్టీ కోసం అహర్నిశలు పాటు పడుతూ జనాల్లో నిత్యం ఉండటం జయకృష్ణకు ఈ స్థాయిలో మద్దతుకు కారణమని చెప్పవచ్చు. కానీ జయకృష్ణ కూడా పార్టీలో తన వ్యతిరేక వర్గంగా ముద్ర పడిన సీనియర్ నాయకులు దామోదరరావు, వారాడ సుమంత్ నాయుడు, ఖండాపు వెంకటరమణను పక్కన పెట్టడం వల్ల ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని చర్చ బహిరంగంగా వినిపిస్తుంది. ఇప్పటికైనా జయకృష్ణ పార్టీలో గ్రూపులను అరికట్టి అందరిని ఒక తాటిపైకి తీసుకుని ఎన్నికలకు వెళ్తే పార్టీకి విజయం నల్లేరు మీద నడకేనని ఆ పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి కొమరాడ

ఈనెల 14న ఢిల్లీలో రైతులు చేస్తున్న ధర్నాకు మద్దతుగా చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయండని అఖిల పక్ష రైతు సంఘాల సమన్వయ సమితి జిల్లా కార్యదర్శి బంటు దాసు పిలుపునిచ్చారు. మండలంలోని కొమరాడ, గుమడ, గంగ రేగివలస, ఆర్తాం, స్వామినాయుడువలస, కుమ్మరిగుంట, శివిని, విక్రాంపురం గ్రామాల్లో కరపత్రాలు పట్టుకొని ప్రసారం చేశారు. ఈ సందర్భంగా బంటు దాస్ బాబు అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి సంఘం, సిఐటియు జిల్లా కమిటీ నాయకులు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దులో 540 రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చ మార్చి 14న రామ్ లీలా మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ సభకు అధిక సంఖ్యలో రైతులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.



ప్రచారంలో మాట్లాడుతున్న బంటుదాసు

వైసిపి గెలుపునకు కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

రానున్న న్నికల్లో వైసిపి రెండో సారి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి కార్యకర్త కీలక భూమిక పోషించి, నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచేందుకు కష్టపడి పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మంగళవారం 26వ పోలింగ్ బూత్ పరిధిలో గల 19వ వార్డు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలి, అత్యధిక పోలింగ్ ఎలా నమోదు చేయాలన్న అంశంలపై అందరికీ దిశా నిర్దేశం చేశారు. బూత్ పరిధిలో గల ప్రతి ఓటరును నేరుగా కలుసుకుని వైసిపి ప్రభుత్వం వారికి చేసిన మేలును వివరించాలన్నారు. 26వ పోలింగ్ బూత్‌లో పూర్తి స్థాయిలో మెజారిటీ సాధించేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, 19వ వార్డు కౌన్సిలర్ తెలుగు బోదయ్య, కన్వీనర్ చందక సూర్యప్రకాష్, సీనియర్ నాయకులు పి ఎస్ ఎన్ లతో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.



గుమ్మలక్ష్మీపురం : వైద్యశిబిరం మందులు అందజేస్తున్న సిబ్బంది

నెల్లికెక్కువలో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని నెల్లికెక్కువ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లికెక్కువ చుట్టుపక్కలకు సంబంధించిన గిరిజనులు హాజరై వైద్య సలహాలు, సూచనలను తీసుకున్నారు. ఈ శిబిరంలో తాడికొండ, రేగిడి, దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం.బుద్దేశ్వరరావు, అభిలాష, పలువురు వైద్యులు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.జగదీష్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎంపిడిఒ గ్రామంలో ప్రిజం 10 పథకం గురించి గర్భిణీలకు అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు సక్రమంగా పౌష్టికాహారం తింటే పండంటి బిడ్డను ప్రసవించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

గుచ్చింలో ...

సీతానగరం : మండలంలోని సచివాలయం పరిధిలో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 98 సాధారణ వ్యాధులకు 36 మంది కంటి సమస్యలపైన, 100 మిగతా వ్యాధులకు రోగులకు తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పావని, సతీష్, సురేష్ కుమార్‌తో పాటు గ్రామ సర్పంచ్ శ్రీదేవి, ఎంపిటిసి సభ్యులు చల్లా జగదీష్‌తో పాటు గ్రామ సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


వార్డులో ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

27వ వార్డులో ప్రచారం

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

రాష్ట్రంలో జరుగుతున్న వైసిపి అరాచక పాలన అంతమొందించడానికి రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. పట్టణంలోని 27వ వార్డులో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బోనెల విజయచంద్ర, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులతో కలిసి మంగళవారం నిర్వహించిన సూపర్ సిక్స్ పథకాల ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లబొల్లి కబుర్లు చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనపై రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో టిడిపి అత్యధిక ఓట్లతో గెలుస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కౌన్సిలర్లు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

ప్రజాశక్తి - కురుపాం

అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లలకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని ఐసిడిఎస్ పిఒ కె.విజయగౌరి అన్నారు. మంగళవారం కురుపాంలో గల హుకుంపేటలో మార్చి 9 నుండి 23 వరకు పోషకాహార పక్షాత్వాలు కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలతో పోషణ పక్వాడ కార్యక్రమంపై ర్యాలీ మానవహారం ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ 15 రోజుల కూడా ప్రతి అంగన్వాడీ కేంద్రం వద్ద ప్రతి రోజూ గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలకు, పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి తెలిపారు. పిల్లల్లో మేధాశక్తి, చురుకుదనం పెంపొందించేలా అన్ని శాఖల ఉద్యోగులను సమన్వయంతో కలిసి పని చేస్తూ పిల్లలందరికీ ఆటపాటలతో కూడిన విద్య, ఆహారపు అలవాట్లు పెంపొందించేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు భవాని, విజయగౌరి, జానకి, గౌరమ్మ, శ్రావణి, భాగ్యలక్ష్మి, లత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తహీనతను అరికట్టాలి

బలిజిపేట: మండలంలోని వంతరాంలో ప్రిజం 10 కార్యక్రమంలో భాగంగా రక్తహీనతను ముందుగా గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ ఎన్.రమేష్‌నాయుడు సూచించారు. ఈ లక్షణాలున్నట్లయితే వారు రక్తహీనతతో బాధపడుతున్నారని, వారికి వైద్యుల సలహా తప్పనిసరని అన్నారు ఈ సందర్భంగా ఆయన వాటి గురించి వివరించారు. దత్తత అధికారులు తమకు కేటాయించిన వారిని వారంలో మూడుసార్లు తప్పక సందర్శించి వారి నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు.


కురుపాంలో ర్యాలీ చేస్తున్న ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీలు

ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలి

ప్రజాశక్తి - పాచిపెంట

జాతీయోద్యమ స్ఫూర్తితో సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందని సిపిఎం నాయకులు పాచిపెంటలో నిరసన తెలిపారు. ఈ నిరసననుద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు, మండల నాయకులు ఎస్.అప్పలస్వామి, కె.కల్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైల్వే, ఇన్సూరెన్స్, ఎయిర్ ఇండియా బ్యాంకులు, ఎల్ఐసిలను అదానీ, అంబానీలకు మోడీ ప్రభుత్వం ముట్టచెబుతుందన్నారు. దీంతో ఉద్యోగ అవకాశాల్లేక నిరుద్యోగ సమస్య పెరిగిందని, ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, యువతకు ఉపాధి లేక చెడుమార్గాల్లోకి వెళ్లిపోయే పరిస్థితి ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలని యువతను మోగించిన మోడీ మళ్లీ అబద్ధాలతో అధికారంలో రావడానికి ప్రయత్నిస్తున్నారని, కావున ప్రజలు ఈ మోసాన్ని గ్రహించి, రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.


వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్న రమాదేవి

నడుకూరులో ఫ్యామిలీ డాక్టర్

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని నడుకూరులో మంగళవారం 104 ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి ప్రదీప్ వివిధ రకాలైన రోగులకు వైద్య తనిఖీలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

ఏడాది పొడవునా ఆదాయం కోసమే ఎటిఎం మోడల్

ప్రజాశక్తి - పాచిపెంట

రైతులకు ఏడాది పొడవునా ఆదాయం వచ్చేలా మోడల్స్‌ను అభివృద్ధి పరచాలని, ముఖ్యంగా ఎటిఎం మోడల్‌లను రైతులకు తెలియజేసి ఆరోగ్యవంతమైన కూరగాయలు పండించేలా రైతులను ప్రోత్సహించాలని రైతు సాధికారిక సంస్థ పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల సలహాదారు కె.రమాప్రభ అన్నారు. మండలంలోని అమ్మవలస, కొత్తవలస, గోగాడవలసలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్‌కు నవధాన్యాలను సిద్ధం చేసి ఉపయోగాలను రైతులకు వివరించారు. అనంతరం మండల వ్యవసాయాధికారి కె.తిరుపతిరావు మాట్లాడుతూ స్థానిక అవసరాలను తీర్చేలా ఆరోగ్యవంతమైన కూరగాయలను అందించేందుకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రయత్నించాలని తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్లో ఒక్కో రైతు భరోసా కేంద్రం పరిధిలో 35 మట్టి నమూనాల చొప్పున 550 మట్టి నమూనాలు సేకరణ చేసి ఈనెలాఖరులోగా పరీక్ష కేంద్రాలకు పంపించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు 185 మట్టి నమూనాల సేకరణ పూర్తయిందని తెలిపారు.

ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ : కమిషనర్

ప్రజాశక్తి - పాలకొండ

ఆస్తి, ఖాళీ జాగా పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు, పన్నుపై విధించిన వడ్డీని వన్ టైమ్ మెజర్‌గా మాఫీ చేస్తున్నట్టు స్థానిక నగరపంచాయతీ కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం నగర పంచాయతీ కార్యాలయంలో సచివాలయం అడ్మిన్ సెక్రటేరీలు, వెల్ఫేర్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆస్తి పన్నుల వసూళ్లలో మరోసారి గొప్ప అవకాశం ఇచ్చిందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించి పన్నుల వసూళ్లను వేగవంతం చేసి 100శాతం లక్ష్యానికి చేరుకోవాలని సూచించారు. పన్ను చెల్లింపుదారులు బకాయి మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరం ఈనెల 31లోగా చెల్లిస్తే ఈ వడ్డీ మినహాయింపు వర్తిస్తుందన్నారు. పన్నులు మున్సిపల్ ఆఫీసు ఇంటి పన్నుల వసూలు కౌంటర్ నందు లేదా ఆన్-లైన్ ద్వారా (https://cdma.ap.gov.in) నెట్-బ్యాంకింగ్ ద్వారా కానీ, డెబిట్ / క్రెడిట్ కార్డు ల ద్వారా కానీ, యుపిఐ ద్వారా కానీ చెల్లించవచ్చని అన్నారు.



అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు

దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం

ప్రజాశక్తి - కురుపాం

వేసవిలో ప్రజల దాహాన్ని తీర్చడానికే మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు అరకు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో గల రావాడ జంక్షన్ వద్ద ఉమ్మడి పార్టీల ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత ఏర్పాటు చేయించిన మజ్జిగ చలివేంద్రానికి ముఖ్యఅతిథిగా ఆయను హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో ప్రజల అవసరాల నిమిత్తం నిత్యం వస్తు రద్దీగా ఉంటుందని కావున ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జివి రమణమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు మీసాల శశిభూషణ్ , పట్లసింగ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సంతోషపురంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి -గరుగుబిల్లి

డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో మండలంలోని సంతోషపురంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అక్షరాస్యతపై అవగాహన కల్పించడంతోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. అలాగే డిజిటల్ అక్షరాస్యత సైబర్ సెక్యూరిటీ నగదురహిత లావాదేవీలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అసోసియేట్ డీన్ డాక్టర్ బి.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కింద సంతోషపురాన్ని దత్తత తీసుకున్నామన్నారు. ఈనెల 15 వరకు సంతోషపురంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం గ్రామంలో జరుగుతుందన్నారు. ఈకార్య క్రమంలో భాగంగా పరిసర గ్రామాల ప్రజలకు ఎన్ఎస్ఎస్ పలు అంశాలపై వాలంటీర్లు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంతోష పురం, సుంకి సర్పంచులు అంబటి తవిటి నాయుడు, కరణం రవీంద్ర, ఎంపిటిసి సభ్యులు వేమల శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి.హరిరామ కుమార్, డాక్టర్ జి నరసింహమూర్తి, డాక్టర్ ఎం.అనిత, డాక్టర్ సిహెచ్ కిరణ్ కుమార్, ఆర్ పూర్ణచైతన్య, డాక్టర్ హెచ్.అరుణ కుమారి, డాక్టర్ యువై దివ్యప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.